
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 13 ఫిబ్రవరి 2025


# ఎంపీటీసీ/జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి...

## - త్వరలో శిక్షణ తరగతుల నిర్వహణ :అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎంపీటీసీ/జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి... అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి.రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల నిర్వహణత్వరలో జరగనున్నఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జిల్లాలోని జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకుసూచించారు.బుధవారం సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి రామాచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకుఅనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా,పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు,మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు.సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగానిర్వహించి,పోలింగ్,కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు జడ్పిసిఇఓ స్వప్న, అదనపు డి ఆర్ డి ఓ బాలరాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శంబులింగేశ్వరా ఆలయంలో శివ మహా పడి పూజ

### - పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని శంభు లింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. బుధవారం నాడు ముద్ద నాగనాథ్ ఆధ్వర్యంలో స్థానిక శంభు లింగేశ్వర ఆలయంలో శివ మహా పడిపూజ నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అనంతరం శివుడికి ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించడం జరిగింది. ఈ మహా పడిపూజలో శివ స్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణలతో భక్తి పాటలతో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముద్ద నాగనాథ్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహించాలి : అదనపు కలెక్టర్. నగేష్




మిగతా 4లో


## ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

- గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ళ





మిగతా 5లో

# 15న రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహణం



- ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం
- 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి అఖిల పక్ష సమావేశం
- తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చకుండా అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి. వెంకటేశం (ఏఐటీయూసీ), పి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు) ఎంఏ. సలీం, ఎండి. నజీర్ (యు.టి.ఏ.డబ్ల్యూ.ఏ), నిరంజన్ (బి.ఆర్.టి.యు), వి. ప్రవీణ్ (టియుసిఐ), రామ్ రెడ్డి (ఐ.ఎఫ్.టి.యు) సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, ఏం. శ్రీనివాస్, ఏం. కృష్ణ (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం మాట్లాడుతూ... 2014 నుండి ఆటో డ్రైవర్ల సమస్యలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించకుండా మోసం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ సమస్యల పట్ల మోసపూరిత వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం గత కొంత కాలంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ చేస్తున్న ఆందోళనను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోకుండ దాటవేస్తుండడం అన్యాయమన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్ల మంజూరు, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా అప్ ఏర్పాటు, స్కూల్ వ్యాన్లు, ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలు, ఇతర జిల్లాల ఆటో లను నిషేదించాలని వంటి న్యాయమైన జేఏసీ డిమాండ్ లు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను తీవ్రతరం చేస్తామని అయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ, ఈ నెల 15 న హైదరాబాద్ నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేస్తున్నామని, అలాగే ఈ నెల 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ఆటో డ్రైవర్లు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

- గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు - ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ల



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అబి ,ప్రాయ పడ్డారు. హైద రాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవి గా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ,సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,విశ్వవ్యాప్తంగా



దాదాపు 7,129 వ్యాధులు ఉండగా,అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు ,పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశక్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నందూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# నల్ల పోచమ్మ' ఆలయాన్ని దర్శించిన 'నందికంటి శ్రీధర్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి విద్యుత్ సబ్ స్టేషన్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికం టి శ్రీధర్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముత్యం వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించబడిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు వంశీ ముదిరాజ్, సూర్యప్రకాష్, వి.శ్రీని వాస్ గౌడ్, సిలుములల కిరణ్ కుమార్, నాగ రాజ్ గౌడ్, వేణు, సతీష్, రాములు, విఠల్ ముదిరాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి : పి. నాగి రెడ్డి

### భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ



మూసాపేట మేజర్ న్యూస్ : పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు ఆంజనేయ చారి, వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికే రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన 'వెంకన్న' ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీకి చెందిన 14 మంది సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.బుధవారం ఆలయ ఆవరణ లో జరిగిన కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.మోహన్ రెడ్డి, ఆలయ కార్య నిర్వ హణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులు సానాది శంకర్, గుడిదెన పద్మావతీ, జెక్సనీ శ్రీధర్ (రాజు) నిజంపురం, మోర పాండుశ్రీకాంత్, వెలమా జాల రవీందర్ రెడ్డి, బొండ్లి కుమార్ సింగ్, వడ్ల ఏగొండ, పెండం అనిత, మన్య హేమంత్ కుమార్, వెంకట స్వామి, కొత్త సంజయ్ కుమార్, బండారు రత్నాకర్ రావు, పిట్ల గణేష్ (కన్నా)లు బాధ్యతలను చేపట్టారు. ఏడాది పాటు ఈ 14 మంది కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాల పట్టభద్రులు పాలకులకు బుద్ధి చెప్పాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :ఉత్తర తెలంగాణా లో జరగబోయే ఎమ్ ఎల్సి ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా ఎస్సి వర్గీకరణ వాదులకు తగిన గుణపాఠం చెప్పకపోతే మాలలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉన్నదని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. మాల సామాజిక వర్గాన్ని నమ్మించి గొంతు కోసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడే వొచ్చిందని, పబ్బతి శ్రీకృష్ణ మాల పట్టభద్రులకు గుర్తు చేశారు. మేధావులు గా పేరున్న మాల పట్టభద్రులు ఇప్పటికైనా జాతి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విలువైన ఓటుతో మనమేంటో నిరూపించు కోవాలని మాల మహానాడు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.. అలాగే జనాభా లెక్కలు ప్రజలకు అందుబాటులో పెట్టకుండా ప్రజలను మోసం చేయడం ప్రభుత్వానికి తగదని శ్రీకృష్ణ పేర్కొన్నారు.

## మహా కుంభ్. ..!



మాఘ పూర్ణిమ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహాకుంభ మేళా లో కుటుంబ సమేతంగా పాల్గొని త్రివేణి సంగమం లో పవిత్ర స్నానం ఆచరించిన హరియాణా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ . ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ మహాకుంభ్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమని, భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ఈ మహాకుంభ్ సొంతం అని వారు పేర్కొన్నారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## జిల్లా భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్‌కు అదనపు పరిహారం ఇవ్వాలని వినతి

### : మాజీ ఎం పి టి సి రాంరెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మల్లన్న సాగర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాల్వ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు అదనపు పరిహారం ఇవ్వాలని కోరుతూ బుధవారం సిద్దిపేట జిల్లా భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయంలో చీకోడ్ మాజీ ఎంపీటీసీ ఎల్ రాంరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక మండల పరిధిలోని చీకోడ్ రెవెన్యూ దుబ్బాక రెవెన్యూ పరిధిలో కమ్మర్ పల్లి అచ్చుమాయపల్లి గ్రామాల రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. సాగు చేసుకుంటున్న భూముల నుంచి మల్లన్న సాగర్ 4ఎల్ కాల్వ పోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా నష్ట పోయిన రైతులకు కొద్దిమెర పరిహారం ప్రభుత్వం అందజేసిందని నష్ట పోయిన రైతులకు అదనపు పరిహారం మంజురు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎంత చేసినా తక్కువేనని సాగు నీటి కోసం భూ దానం చేసిన రైతులకు పరిహారాన్ని పెంచాలని కోరారు

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగట్టాలి

### బిఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ బాల నరసయ్య ,మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్



మద్దూర్/మేజర్ న్యూస్ : కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ ముస్త్యాల బాల్ నర్సయ్య బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ లు అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల వంగపల్లి గాగిలాపూర్ గ్రామాలలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పేదలకు ఏ ఒక్క సంక్షేమ పథకం అందిన దాఖలాలు లేవన్నారు. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు మోసపూరిత హామీలను ఇచ్చి వాటిని సంపూర్ణంగా అమలు చేసింది లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకులు కార్యకర్త సైనికుల్ల పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జిలు నాగేశ్వరరావు అబ్జర్వర్లు శివ గారి అంజయ్య పచ్చిమడ్ల మానస, గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి 51000 విరాళంగా

### ఇచ్చిన టిడిపి పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కరిక సత్యనారాయణ



రామచంద్రపురం మేజర్ న్యూస్ : జోగిపేట లో నూతనంగా నిర్మిస్తున్న భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయానికి పఠాన్ చేరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి, ఉమ్మడి మెదక్ జిల్లా బిసి సంక్షేమ సంఘము అధ్యక్షులు, కరికే సత్యనారాయణ యాదవ్ ఈ రోజు జోగిపేట కురుమ సంఘము, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యుల సమక్షంలో 51 వేయి రూపాయలు విరాళంగా ఇచ్చారు .ఈ సందర్భంగా జరిగిన జాతరలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కరికే సత్యనారాయణ యాదవ్ గారి తో పాటు గుడి రాములు యాదవ్,రాగం రామచందర్,యండి రఫీక్,నహీం,గడ్డం బాలయ్య, మాజీ మున్సిపల్ చెర్మెన్ మల్లన్న,ఆంజనేయులు, భ్రమరాంబిక మలికార్జున దేవాలయం కమిటీ సభ్యులు,కురుమ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిది ఒక్క వరం

### : దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్




దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన మల్యాల రాజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60.000/- వేల రూపాయల చెక్కును దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున అక్బర్ పేట భుంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౕ %.అనారోగ్యం బారిన పడిన పేదలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిది ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రు ల్లో వైద్య సేవలను పొందిన వారికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఆదుకునే లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి ఎం సహాయ నిది ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ పెరిక మధు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మర శ్రీధర్ బాల్తే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ డిఆర్సిసి కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం : పురపాలిక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని లచ్చపేట వార్డులో నిర్మించిన డంపు యార్డ్ డిఆర్సిసి కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలిక కమిషనర్ ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. పురపాలిక సిబ్బందితో కలిసి ఆయన డంపు యార్డ్ డిఆర్సిసి కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఆర్సిసి కేంద్రంలో తడి పొడి చెత్తను వేరుచేసి తడి చెత్త ద్వారా సహజ ఎరువుల తయారీని చేపట్టనున్నట్లు తెలిపారు. దానితోపాటు డిఆర్సిసి కేంద్రంలో పొడి చెత్త ఏరివేతకు అవసరమైన యంత్రాలను పూర్తిస్థాయిలో అమర్చి సిద్ధం చేయాలని సూచించారు. డిఆర్సిసి కేంద్రంలో అవసరమైన విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజలు ఇళ్లల్లోని తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త సేకర వాహనాల్లోకి అందించాలని సూచించారు. ఆయన వెంట పురపాలిక ఏఈ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## డిజిటల్ సర్వే ద్వారా పంటల నమోదు

### : వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:ఈ యాసంగి సీజన్లో పంటల నమోదును డిజిటల్ క్రాప్ సర్వే (డి సి ఎస్) ద్వారా చేయటం జరుగుతుందని ఏ ఇ ఓ లు సర్వే నంబర్ల వారీగా రైతు తన పొలంలో ఏ పంట వేసాడు విస్తీర్ణం ఎంత రకం నీటి వనరులు మొదలగునవి యాప్ లో నమోదు చేయటమే కాకుండా ఆ పంట యొక్క ఫోటోను తీయటం జరుగుతుందన్నారు. రైతువారీగా కచ్చితమైన వివరాలు లొకేషన్ ఆధారంగా సేకరించటం జరుగుతుందనితెలిపారు. రైతులు ఏ ఇ ఓ లు తమ పొలానికి వచ్చినప్పుడు పంట సాగు వివరాలు బీడుగా ఉన్న భూమి మొదలగు వివరాలు సరిగా చెపితే పంటలు అమ్ముకునే సమయంలో ఎలాంటి సమస్యలు రావని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఏ ఇ ఓ లు సురేందర్ సంతోష్ రైతులు పాల్గొన్నారు.

## జాలపల్లి గ్రామవాసికి

### ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గంగరబోయిన బాలయ్య భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి స్వామి వివేకానంద జాతీయ అవార్డు అత్యుత్తమ ప్రిన్సిపాల్ గా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర పూణేలో జరిగిన వేడుకల్లో అత్యుత్తమ అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. తాను పది సంవత్సరాలుగా సీబీఎస్ఈ పాఠశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ చాలా తక్కువ కాలంలోనే వివిధ సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పాఠశాల అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషించినట్లు తెలిపారు. 20 సంవత్సరాలుగా విద్యారంగంలో తాను అందించిన సేవలను గుర్తించి అత్యుత్తమ ప్రిన్సిపల్ గా అవార్డు అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అత్యుత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకున్న బాలయ్యను గ్రామస్తులు పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన


### : దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాకఆర్సీ సూర్య మేజర్ న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వేణు అతని కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేదిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు రాయపోల్ మండల అధ్యక్షుడు సుధాకర్ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి నాయకులు పడాల మల్లేశం నీరుడి కిషోర్ దుర్గప్రసాద్ తదితరులున్నారు.

# మెదక్ జిల్లాలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రణాళిక సిద్ధం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లాలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో మెదక్ పట్టణం, బాలానగర్లో కొత్త విద్యుత్తు సబ్స్టేషన్ల ఏర్పాటునిమిషం కూడా విద్యుత్తు అంతరాయం లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రణాళికపై విద్యుత్తు శాఖ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్ బాలస్వామి , ఎస్సీ ఎలక్ట్రిసిటీ శంకర్ బుధవారం జిల్లా కలెక్టర్ గారిని కలిసి సుదీర్ఘంగా వివరించారు. అంతకుముందు మెదక్ జిల్లా విద్యుత్తు సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు వేసవి కాలం దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నిమిషం పాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే వేసవి కాలం దృష్ట్యా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు బాలస్వామి . కలెక్టర్కు వివరించారు మంగళవారం ఒకే రోజు 7.88 మిలియన్ యూనిట్లు (ఎంయూ) విద్యుత్తు వినియోగం జరిగినప్పటికీ పూర్తి స్థాయిలో అందించడం జరిగిందని... అదే విధంగా 10 జిల్లాలో 90 ఎంయూ విద్యుత్తును సైతం సరఫరా చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు చీఫ్ ఇంజనీర్ బాలస్వామి పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని అన్ని సబ్స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 1912కు మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని దీని ద్వారా విద్యుత్తు వినియోగదారులకు ఇరవై నాలుగు గంటల పాటు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో, మెదక్ మండలంలోని బాలానగర్లో 33/11 కేవీ విద్యుత్తు సబ్స్టేషన్లను నిర్మించడం జరుగుతుందని అందుకు మెదక్ పట్టణానికి మూడెకరాల్లో, బాలానగర్ సబ్స్టేషన్కు ఎకరా స్థలం సేకరణ కూడా జరిగిందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి వివరించారు. దీంతో పాఉట జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, పీటీఆర్లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మెదక్ జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్ కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా విద్యుత్తు మీటర్లు పాడైనా, ఇబ్బందులు తలెత్తినా సంగారెడ్డి వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని మీటర్ టెస్టు ల్యాబ్ (ఎంటీఎల్)ను మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని... అలాగే ఈ మూడు నెలల పాటు వేసవిలో అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ ఆక్షన్ ప్లాన్ 2024 -25 క్రింద

## రూ. 130 కోట్లు లను కేటాయింపు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : రాబోయే వేసవి కాలములో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని సంగారెడ్డి జిల్లా మొత్తానికి ముందస్తు ప్రణాళికలో భాగంగా సమ్మర్ ఆక్షన్ ప్లాన్ 2024 -25 క్రింద రూ. 130 కోట్లు లను కేటాయించడము జరిగినది. ఇందులో భాగంగా ట్రాన్సుఫార్మర్ల ఆధునీకరణ, కొత్త ట్రాన్సఫార్మర్లను బిగించడము, 11 %ఖ౦, 33 ఖ౦% లైన్ల మరమత్తులు, నూతన లైన్లు ఏర్పాటు చేయడము వంటివి ఈ ఫిబ్రవరి మాసములోనే పనులు పూర్తి కావటము కోసము సమీక్ష సమావేశము సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్యాలయములో నిర్వహించడము జరిగినది . ఈ సమీక్ష సమావేశములో నంద కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టరు, శ్రీనాధ్ - జిల్లా సూపెరిండేంట్ ఇంజనీర్, శ్రీనివాస్ డి ఈ -టి, సురేందర్ రెడ్డి -డి ఈ, లక్ష్మణ్ ఏ డి ఈ ల ఆధ్వర్యములో సంబంధిత ఎ ఈ లు, ఆఫీస్, మేనేజిమెంట్ స్టాఫ్, కాంట్రాకర్స్ కు ఆదేశాలు జారీ చేయడము జరిగింది. జిల్లా ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయము కలగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవడము జరిగినది . నూతన 33/11 KV సబ్ స్టేషన్స్ -8, 11 KV లైన్ లు - 47, 33 KV లైన్ లు - 10, నూతన ట్రాన్సఫార్మర్లు - 350, పవర్ ట్రాన్సఫార్మర్లు- 24, ఇందుకు మొత్తం 126.24 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా వేయడం జరిగింది.

# సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహించాలి

## : అదనపు కలెక్టర్. నగేష్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగానిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్. నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, అధికారులు, ఎంపీడీవోలు , ఎంపీఓలు, డి ఎల్ పి ఓ ల, అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల్లో 190 ఎంపీటీసీ స్థానాలు, (21 ) జెడ్పీటీసీ స్థానాలకు, ఎం.పీ.పి-21, సర్పంచ్ స్థానాలు-492, వార్డు సభ్యులు-4220 ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా ముందుకుసాగాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసి మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. తదుపరి అన్ని రకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ను అభ్యర్థుల పేర్లపై తెలుగు



అక్షర మాల క్రమ పద్ధతిలో ముద్రించాల్సి ఉంటుందని వివరించారు. నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచిప్రతిరోజూ రిపోర్టును అందించాల్సి ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీ ఓలు, డి ఎల్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

## : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:తల్లిదండ్రులను మించిన దైవం లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి నిర్వహించిన తల్లిదండ్రుల పూజ దినోత్సవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పూజ్య సంత్ ఆశారాం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి హారతులు పట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... పిల్లలు తల్లిదండ్రులను గౌరవించాలని, వృద్ధాప్యంలో వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని విద్యార్థి దశ నుంచే వివరించాలని యాజమాన్యానికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు తల్లిదండ్రులు, సమాజం పట్ల సంపూర్ణ అవగాహన కలిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ రాజి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి, కొత్వాల్ ఆనంద్ కృష్ణ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, నర్సింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ రెండు రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ శ్రీనివాస్ బుధవారం రోజు మృతుడు రవీందర్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు రవీందర్ ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోవడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. ఇటీవలే రవీందర్ తండ్రి మల్లయ్య కూడా ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అన్నారు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఇలాంటి దురదృష్ట సంఘటన జరగడం పట్ల వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, నాయకులు యాదగిరి, బిక్షపతి, నరేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

● గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ళ








పటాన్ చెరు మేజర్ న్యూస్:ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో




బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది.ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవిగా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్డి ప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ. రామ్ కిషన్ మాట్లాడుతూ, సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విశ్వవ్యాప్తంగా దాదాపు 7,129 వ్యాధులు ఉండగా, అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు, పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశక్యతను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నందూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. ముందుగా, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి.ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# రానున్న లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి.

## ఎన్నికల దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా వుండాలి

✦ గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన ట్రబుల్ మాంగర్స్ ను సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలి
✦ ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఎన్నికల వేలా గ్రామ పరిస్థితులను తెలుసుకోవాలి.. ✦ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలి.. ✦ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రానున్న లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి. ఎన్నికల దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా వుండాలి జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయాంలో ఏర్పాటు చేసిన లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి. ఎలెక్షన్స్ రివ్యూ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల యస్.హెచ్.ఓ.లు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలి. ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్: ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండవలసిన కనీస వసతులను చూసుకోవాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, క్రికెట్ కిట్ల పంపిణీ మరేయితరములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా, సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాక్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ..అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలతో సత్: సంబంధాలు కలిగి, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24%ఇ%7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ.. జిల్లా కేంద్రం నుండి ఎలాంటి సమాచారని అడిగిన త్వరితగతిన స్పందించాలని అన్నారు.

# భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవి శాఖ రాజంపేట కార్యాలయం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ లో అధికారులు ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి,బ్రతికనివ్వాలి కార్యాలయం లో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సి శ్రీధర్ రావు గారు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందెల ప్రోత్సహించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ,జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి,అడవి శాఖ అధికారులు మరియు విమల ,విశాల,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ స్వాముల మహా పడి పూజా మహోత్సవం





సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో గొల్లగూడెం శివ స్వాముల మహా పడి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గొల్లగూడెంలోని శ్రీకేతకి భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి సన్నిధానం శివ స్వాముల ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి పురస్కరించుకొని అడివయ్య స్వామి పర్యవేక్షణలో మల్లేశం గురుస్వామి, లాడే శ్రీశైలం గురుస్వామి, లాడే బాలు, విశ్వంగౌడ్, కర్కం శేఖర్, శ్రీనివాస్, రాకేష్ గౌడ్, వెంకటేశం స్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ లింగాల మహాపడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణర్థమై నిర్వహించిన శివ మహాపడి పూజా మహోత్సవంలో శివ స్వాములు, స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.

# చిల్కూర్ ప్రధాన అర్చకుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయంలో ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఎం పార్టీ వారికి సంపూర్ణ మద్దతుగా ఉంటుందని, రామరాజ్య ముసుగులో రౌడీ మూకల దాడిని సిపిఎం పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారు. రంగరాజన్ లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. చిలుకూరు బాలాజీ ఆలయం కు ఒక ప్రత్యేకత ఉందని అక్కడ మతసామరస్యం కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగరాజన్ ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు లౌకిక శక్తులు ముందుకు రావాలని అన్నారు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి దాడిలు చేస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హెరిటేజ్ పాడి రైతుకుప్రమాద బీమా అందజేత



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో స్వయంభు దేవాలయ మండపంలో ఈరోజు దయ్యాల మల్లేశం అనే పాడి రైతు కుటుంబానికి రెండు లక్షల బీమా అందజేయడం జరిగింది. 15 అక్టోబర్ 2024 రోజున దయ్యాల మల్లేశం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది అందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారు మల్లేశం గారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా. హెరిటేజ్ డైరీలో పాల ఉత్పత్తిదారులందరికీ ప్రమాద బీమా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది పాడి రైతుల శ్రేయస్సు కోసం సంస్థలో పాలు పోసే రైతులకు ఉచిత ప్రమాద బీమా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి రైతులు హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ రీజనల్ హెడ్ వరప్రసాద్ సిద్దిపేట బి ఎం సి మేనేజర్ శ్రీకర్ రెడ్డి సూపర్ వైజర్ పరమేశ్వర్ రెడ్డి మరియు ముఖ్య అతిథులు ఆలయ చైర్మన్ మంచాల శ్రీనివాస్ వడ్లకొండ శ్రీనివాస్ బాలాజీ దుద్దెడ పాలకేంద్రం ఏజెంట్ వునుగురి సురేష్ పాల్గొనడం జరిగింది.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

## : టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూర్ మేజర్ న్యూస్,: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఇపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్ అధ్యక్షతన బుధవారం నంగునూరు మండలం ఖాతా, ఘ, కొండంరాజుపల్లి, గట్ల మల్యాల, సంతోష్ నగర్ గ్రామపంచాయతీ లకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయించినా కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం గట్లమల్యాల, నూతన గ్రామపంచాయతి సంతోష్ నగర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, బండారి రాజు, ఇస్కిల్ల అనిల్, మ్యాకల భాస్కర్ యాదవ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్, సాగర్, కరెడ్ల వెంకట్ రెడ్డి, భాను, రవి, రాగుల మైసయ్య, శేఖర్, మహబూబ్, రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గట్ల మల్యాల గ్రామ శాఖ అధ్యక్షునిగా మోటం మల్లేశ్ గౌడ్, ఉపాధ్యక్షునిగా ఎర్ర రమేశ్, సంతోష్ నగర్ గ్రామ అధ్యక్షునిగా దండ్ల కొంరెల్లి, ఉపాధ్యక్షునిగా దండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎన్ఎంఎంఎస్ కు నలుగురు విద్యార్థుల ఎంపిక




నంగునూర్ మేజర్ న్యూస్: ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్)కు నంగునూరు ఉన్నత పాఠశాల నుండి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు వి ఆలేఖ్య, సి హెచ్ వైష్ణవి,పి భరత్, వి కార్తిక్ ఎంపీకైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తెలిపారు, బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకి 9 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ 12 వేల చొప్పున స్కాలర్ షిప్ అందచేయడం జరుగుతుంది అని అన్నారు, విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.

# ప్రేమ పెళ్లి నిరాకరించారాని మనస్థాపనతో ఉరివేసుకొని ఆత్మహత్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రేమించిన అమ్మాయితో పెళ్లి జరగలేదని మనస్తావంతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని హనుమాన్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం గడ్డం గణేష్ (22)తండ్రి కనకయ్య,బతుకుదెరువు కోసం హైదరాబాదుకు వెళ్ళాగా టైర్ షాప్ లో పనిచేస్తున్న గడ్డం గణేష్,అమ్మాయిని ప్రేమించాడు. ప్రేమించి ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని తండ్రి కనకయ్యకు చెప్పాడు. తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. హైదరాబాదు నుండి సొంత గ్రామానికి వచ్చారు. కనకయ్య బామ్మర్ది కూతు-రుతో పెళ్లి చేద్దామని అనుకున్నారు. నిరాకరించిన గణేష్ మంగళవారం అర్ధరాత్రి ఇంటికి రాలేదు. రెండు గంటలకు ఇంటి వద్ద పరిసర ప్రాంతాల్లో వెతకగా చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# చుంచనకోట గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ నిరేష్




చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్పలైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ద్వారా పౌరులకు

## ఉత్తమ సేవలు అందాలి: ఈ.డి.యం సందీప్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మీసేవ కేంద్రాల ద్వారా పౌరులకు ఉత్తమ సేవలు అందాలని ఈ.డి.యం సందీప్ తెలిపారు. జిల్లాలో మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహణ బుధవారం జిల్లాలోని మీసేవ కేంద్రాలను ఈడియం సందీప్ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పౌరులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగిందని, పౌరులు దగ్గర అదనపు చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించడం జరిగింది అన్నారు. మీసేవ కేంద్ర సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరించినట్లు చెప్పారు. కార్యాలయ సిబ్బంది శశికాంత్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఎన్‌ఫాబ్రికా ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రారంభం

## - ఇంజనీరింగ్ విభాగాల్లో అభ్యర్థుల నియామకం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్కింగ్‌లో అగ్రగామి, యాక్సిలరేటెడ్ కంప్యూట్ ఫ్యాబ్రిక్ (ఏసీఎఫ్) చిప్ ఆవిష్కర్త ఎన్‌ఫాబ్రికా కార్పొరేషన్ తన ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎన్‌ఫాబ్రికా చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీజీత్ ముఖర్జీ మాట్లాడుతూ భారతదేశంలో ఈ కార్యాలయం ద్వారా ఎన్‌ఫాబ్రికా ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ బృందాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, సిలికాన్, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ అభివృద్ధి కార్యకలాపాలను విస్తరించడానికి అనువైన వేదికను అందించనుందని తెలిపారు. దీని ద్వారా ప్రతిభావంతులైన నిపుణులతో అత్యాధునిక ఏఐ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో ముందంజలో నిలవనుందన్నారు. జనరేటివ్ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతుందన్నారు. టెస్ట్ టైం కంప్యూట్, రీజనింగ్ మోడల్స్ వంటి ఆధునిక ఆవిష్కరణలతో కూడిన సవాళ్లు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ టెక్నాలజీ 2,000 జీపీయూల నుంచి 100,000 పైగా జీపీయూల కలిగిన క్లస్టర్లలో ఉత్తమ పని తీరును అందించడంతో పాటు నెట్‌వర్క్ డిజైన్లను సరళీకృతం చేసి క్యాపిటల్, ఆపరేషనల్ ఖర్చులను తగ్గించగలదన్నారు. భారతదేశం ఆధునిక డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా వైవిధ్యభరిత డెమోగ్రాఫిక్, ఎకనామిక్ ల్యాండ్‌స్కేప్‌ను ఆధునీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 2025 నాటికి భారతదేశ ఏఐ మార్కెట్ 8 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇది 2020 నుంచి 2025 మధ్య సగటు 40 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందన్నారు.
హైదరాబాద్లోని ఎన్‌ఫాబ్రికా ఆర్‌అండ్‌డీ సెంటర్.. అత్యాధునిక ఇంజనీర్లు, డెవలపర్లు ఉన్న విద్యా సంబంధిత వాతావరణంలో ఏర్పాటు అయిందన్నారు. ఈ కేంద్రం జనరేటివ్ ఏఐ అవసరాలను తీర్చే ప్రత్యేకమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కంప్యూటర్ టెక్నాలజీ పురోగతి ఎల్లప్పుడూ ఇంటర్‌కనెక్ట్, స్కేలింగ్ సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుందన్నారు. అత్యాధునిక నెట్‌వర్కింగ్ సామర్థ్యాలను అందించేందుకు, ఎన్‌ఫాబ్రికా భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ రంగంలో ప్రముఖంగా నిలిపేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ విస్తృత మార్కెట్‌లో అభివృద్ధి చేసుకునే అపార అవకాశాలు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లోని మా సొంత ఆర్‌అండ్‌డీ హబ్ ద్వారా భారతదేశంలోని ప్రతిభావంతులైన టాలెంట్‌ను వినియోగించుకొని నూతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.
ఎన్‌ఫాబ్రికాను 2020లో స్థాపించారు. సిలికాన్ వ్యాలీ నిపుణులు రోచన్ శంకర్, శ్రీజీత్ ముఖర్జీ, బ్రాడ్కామ్, గూగుల్, ఏడబ్ల్యుఎస్, ఇంటెల్ వంటి దిగ్గజ కంపెనీల్లో ఆధిపత్యం చెలాయించిన సిలికాన్, సాఫ్ట్‌వేర్ నిపుణులు ప్రారంభించారు.ఇటీవల 3.2 టెరాబిట్/సెకన్డ్ (టీబీపీఎస్) ఏసీఎఫ్ సూపర్ నిక్ చిప్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు 115 మిలియన్ డాలర్లు సిరీస్ సీ రౌండ్ నిధులు సమీకరించింది. మొత్తం 260 మిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరించింది. ప్రొడక్ట్, అప్లికేషన్ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రతిభావంతులైన అభ్యర్థులను నియమించుకుంటుంది.

# పాఠశాలల్లో డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి :డిఇఓ విజయకుమారి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పాఠశాలలో ఐఎఫ్ పిలను సమర్ధవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో విజయ్ కుమారి సూచించారు. బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్ పి ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో ఐఎఫ్పీలను సమర్ధవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్చకులు రంగరాజన్‌కు అండగా నిలుస్తాం ...

### తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు తుల్జా భవన్ ధర్మశాల లో జరిగినటువంటి అర్చక ఉద్యోగ జేఏసీ నేతల సమావేశంలో ప్రధాన నేతలు మాట్లాడారు. ఈ దాడి ఎవరు చేసిన, సనాతన వైదిక ధర్మంపై చేసిన దాడిగా పరిగణిస్తున్నామని అన్నారు. ఇటువంటి దాడులు చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆగ్రహించారు. గత దశాబ్దాలుగా దేవాలయంలో హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నటువంటి వ్యక్తిని రామరాజ్యం సభ్యులమని చెప్పి దాడి చేయడం చాలా అమానుషకరమని జేఏసీ సభ్యులు తీర్మానించారు. ఇటువంటి చర్యలు పురావతమైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్చకులు మరియు దేవాదాయ శాఖ ఉద్యోగులు తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు ఈ విషయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రంగరాజన్ కి ఫోన్ చేసి ధైర్యం చెప్పడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్ర చార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు తాండూరి కృష్ణమాచార్యులు, హైదరాబాద్ గ్రేటర్ ఉద్యోగ శాఖ అధ్యక్షులు బండారు జగపతి, జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, అగ్నిహోత్రం చంద్రశేఖర శర్మ, రామ్మోహన్, ప్రచార కార్యదర్శి రిపొజ శర్మ, ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో.. సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

## - టాప్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలే లక్ష్యం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: యువ ఐటీ నిపుణులకు సాఫ్ట్‌వేర్ నైపుణ్యాన్ని అందించడం, టాప్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు సహాయపడటమే లక్ష్యంగా అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని సంస్థ కార్యాలయంలో సమగ్ర సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ %ఙ% ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ వివరాలు వెల్లడించేందుకు సోమాజిగూడలోని కేసీపీ మెర్క్యురీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ సీఈవో మల్లేశయ్య అల్లాడి మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ద్వారా అభ్యర్థులకు ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న టెక్నాలజీల్లో నైపుణ్యాలను అందించనున్నామని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు పొందేలా మార్గనిర్దేశం చేయనున్నామని తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో ఇండస్ట్రీలో డిమాండ్ ఉన్న ప్రధాన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలను కవర్ చేయనున్నామని తెలిపారు. అవి.. ఏఐఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ఙ% మెషిన్ లెర్నింగ్), డేటా సైన్స్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ (జావా %ఙ% పైథాన్), ఏడబ్ల్యుఎస్ డెవ్‌ఓప్స్, అజ్యూర్ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, ఆటోమేషన్ సెలీనియం టెస్టింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎల్‌ఓటీ, ఫ్లటర్ ఉన్నాయన్నారు. ఇవి ఇండస్ట్రీ బెస్ట్ ప్రాక్టీసెస్ %ఙ% రియల్-వర్ల్డ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పీరియన్స్ ద్వారా బోధన జరుగుతాయని తెలిపారు.
ఇరవై ఏళ్లకు పైగా అనుభవం ఉన్న టెక్నాలజీ నిపుణులు అభ్యర్థులకు శిక్షణ అందించనున్నారని చెప్పారు. ఫుల్ టైం ట్రైనింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. అభ్యర్థులు డే టైం, ఈవెనింగ్ టైం ట్రైనింగ్‌కి యాక్సెస్ పొందవచ్చన్నారు. ప్రాక్టికల్, లైవ్ ప్రాజెక్ట్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. ట్రైనీలు అడుగడుగునా అనుభవాన్ని పొందటంతో పాటు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. యాక్ట్ నౌ అత్యాధునిక ఆన్‌లైన్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అని తెలిపారు. అండ్రాయిడ్, ఐఓఎస్ యాప్స్ ద్వారా నేర్చుకునే అవకాశం కలదన్నారు. రికార్డ్ చేసిన క్లాసెస్, స్టడీ మెటీరియల్స్, ప్రాక్టీస్ టెస్టులు, సెల్ఫ్ అసెస్మెంట్ ఉన్నాయన్నారు. యూఎస్ ఆధారిత సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ మెంటార్ల ద్వారా మాక్ ఇంటర్వ్యూస్ కలవన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాస శిక్షణకు అదనపు ఛార్జీలు లేవన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత యాక్ట్ నౌ అగ్రశ్రేణి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహాయపడుతుందని చెప్పారు. యాక్ట్ నౌ సొంత సాఫ్ట్‌వేర్ కంపెనీలు..అల్లాడి క్లౌడ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బ్రనీవే సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు అవసరమైన విధంగా ఇంటర్న్‌షిప్ అవకాశాలు కలవన్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తయిన వారికి ఫుల్ టైం ఉద్యోగం కలదన్నారు. సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పట్ల ఆసక్తి, ప్రాథమిక ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం ఉంటే మంచిదన్నారు. అయితే, అది తప్పనిసరి కాదన్నారు.

# హైదరాబాద్‌లోని మోన్ అమోర్ ప్యాలెస్‌లో సుధా రెడ్డి డౌమ్ గ్రాండ్ లాంచ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: : హైదరాబాద్‌లోని ఎలైట్ ఆర్ట్, డిజైన్ అభిమానులు, వ్యసనపరులు హైదరాబాద్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న డౌమ్ ప్రారంభానికి ఆతిథ్యం ఇవ్వడానికి ఆకర్షణీయమైన మోన్ అమోర్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు. లగ్జరీ ఫ్రెంచ్ క్రిస్టల్ దిగ్గజం డౌమ్. ప్రముఖ పరోపకారి, వ్యాపారవేత్త సుధా రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
1878లో స్థాపించబడిన డామ్, దాని పేట్ డి వెర్రే టెక్నిక్‌కు ప్రసిద్ధి చెందింది, ఇది అరుదైన మరియు క్లిష్టమైన గాజు తయారీ ప్రక్రియ, ఇది లగ్జరీ క్రిస్టల్ ఆర్ట్ ప్రపంచంలో బ్రాండ్‌ను ప్రత్యేకంగా చేసింది. 20వ మరియు 21వ శతాబ్దాలలోని గొప్ప కళాకారులతో కలిసి పని చేసే వారసత్వంతో, డౌమ్ యొక్క కళాఖండాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలెక్టర్లు, కళాభిమానులచే ఆదరించబడ్డాయి. హైదరాబాద్ లాంచ్ ఒక మైలురాయిని సూచిస్తుంది, ఇది బ్రాండ్ యొక్క అద్భుతమైన నైపుణ్యాన్ని వివేకం గల భారతీయ ప్రేక్షకులకు తీసుకువస్తుంది.
ఈ సాయంత్రం ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు మరియు డిజైన్ నిపుణులను కలిగి ఉన్న ఎలైట్ గెస్ట్ లిస్ట్‌తో అలంకరించబడింది, వీరంతా డామ్ యొక్క అసాధారణ క్రియేషన్స్‌తో మంత్రముగ్ధులయ్యారు. పింకీ రెడ్డి, కామినీ సరాఫ్, కళాకారుడు అంజు మోడీ మరియు ఆర్కిటెక్ట్ సుప్రజా రావు హాజరైన వారిలో ప్రముఖులు ఉన్నారు. హాజరైన వారికి బ్రాండ్ యొక్క అత్యుత్తమ భాగాల ప్రదర్శన ఇవ్వబడింది, ప్రతి ఒక్కటి కళాత్మకత మరియు నైపుణ్యం యొక్క కలకాలం కలయికను ప్రతిబింబిస్తుంది.



ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ, కళ ఎప్పుడూ నా జీవితంలో ఒక భాగమని, అదే సమయంలో ఆవిష్కరిస్తూ సంప్రదాయ హస్తకళను కాపాడుకోవడంలో బ్రాండ్‌కు ఉన్న నిబద్ధతను నేను నిజంగా అభినందిస్తున్నాను. ఈ హెరిటేజ్ బ్రాండ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడం నిజంగా ప్రత్యేకమైనదని, నగరంలోని అభిరుచులు ఈ పనుల యొక్క పరిపూర్ణ సౌందర్యాన్ని మరియు సంక్లిష్టతను మెచ్చుకుంటారని నేను నమ్ముతున్నాను.
లాంచ్ సాయంత్రం జరుపుకుంటారు సృజనాత్మకత మరియు లగ్జరీ డౌమ్ ఇండియా చాప్టర్‌లో, ఎదురుచూడాల్సిన ఉత్తేజకరమైన విషయాలు. డామ్ వంటి ఆకర్షణీయమైన మరియు అద్భుతమైన బ్రాండ్‌కు తగిన విధంగా ప్రత్యేకంగా రూపొందించిన సంభాషణలు, రుచికరమైన ఫైన్ హార్స్ డి ఓయూవ్‌లు మరియు లీనమయ్యే కళల అనుభవాన్ని సాయంత్రం పూట సాగిస్తుండగా ఇవన్నీ విడదీయరాని మొజాయిక్ లాగా కలిసి వచ్చాయి.

# ప్రారంభమైన శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మద్దూరు/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున స్వామి వారి మేలుకొలుపు దిష్టికుంభంతో అర్చకులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా మండపంలో అన్నం ను రాశిగా పోసి దిష్టికుంభంను ఏర్పాటు చేసి అర్చకులు పూజలు చేశారు. ఉదయం 10 గంటలకు వేదమూర్తులైన పార్నంది శంకర శర్మ వైదిక నిర్వహణలో అర్చకులు పార్నంది ఆంజనేయ శర్మ ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రపకంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల తొలి రోజుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు రామలింగేశ్వర స్వామి తో పాటు మల్లికార్జున స్వామి పద్మనాభ స్వామి ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో పార్నంది విశ్వనాథ శర్మ ఆలయ కమిటీ చైర్మన్ చొప్పరి మల్లేశం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అదేవిధంగా గుట్ట కింద భాగంలో ఉన్న పోచమ్మ తల్లికి భక్తులు బోనం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామివారి కి బండ్ల సేవ రాత్రికి దేవుని సేవలు అమ్మాపురం సింధు కళాకారులచే నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివప్ప, మఠం శివకుమార్, భద్రప్ప, మహేష్, ఆలయ డైరెక్టర్ ఇమ్మడి శోభా పురుషోత్తం రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నల్లగొప్పుల రాములు గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి రేసులో ఆశవాహులు

## - అధికార పార్టీ అభ్యర్థి ప్రకటన - బి ఆర్ ఎస్ లో ఎక్కువైనా పోటీ

కొండాపూర్ మేజర్ న్యూస్ :- త్వరలో జరగబోయే స్థానిక సంస్థల సమరానికి ప్రధాన పార్టీలా నాయకులు కార్యకర్తలు పోటీకి సిద్ధమయ్యారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ గ్రామపంచాయతీ రిజర్వేషన్లు ఏ విధంగా వస్తాయో అని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే జెడ్పిటిసి అభ్యర్థిని బాటంగానే ప్రకటించింది ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ ఇప్పటివరకు జెడ్పిటిసి టికెట్ ఎవరికి ఇస్తారనే సందేహంలో పడింది జెడ్పిటిసి రిజర్వేషన్ ప్రకారం జనరల్ వస్తే బీఆర్ఎస్ లో అరడజనుకు పైగా ఆశావాలు ఉన్నారు. పది సంవత్సరాల నుండి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉద్యమ కాలం నుండి బి ఆర్ ఎస్ లో యాక్టివ్ గా పని చేస్తూ పడమటి అనంత్ రెడ్డి టికెట్ రేసులో ముందంజలో ఉన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లో అనంతసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డిని బి ఆర్ ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్ పి టి సి టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి పార్టీలోకి చేర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం గొల్లపల్లి కి చెందిన సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్. గిర్మాపూర్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మల్లేశం లు జ డ్పి టి సి గా అవకాశం కల్పించాలని కోరుకుంటున్నారు. అధిష్టానం ప్రజాదరణ పొందిన వారికి అవకాశం కల్పిస్తుందా లేక పార్టీ సీనియర్ నాయకులకు అవకాశం కల్పిస్తుందా తమ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇస్తుందా అనేది రిజర్వేషన్లు వచ్చేవరకు వేచి చూడాలి రెండు ప్రధాన పార్టీలు ఏ రిజర్వేషన్ వస్తే ఎవరికి అవకాశం కల్పిస్తారని ఆశావాహులంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# చెరువు నుండి అక్రమ నీటి తరలింపును అరికట్టాలి

## - ముదిరాజ్ సంఘం నాయకుల ఆవేదన- చెరువు నుండి రెండు కిలోమీటర్ల దూరం నీటి తరలింపు - నీటి తరలింపు పై అధికారుల నిర్లక్ష్యం



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని కూటిగల్ గ్రామంలో గల నల్ల చెరువు నుండి అక్రమ నీటి తరలింపును అరికట్టాలని ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా చెరువులో మోటార్ పంపులు వేసి చెరువులో నుండి నీటిని సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు అక్రమంగా నీటిని తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉచితంగా సబ్సిడీ చేప పిల్లలను పంపిణీ చేసినప్పటికీ ఈ సంవత్సరం ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేయకపోయినా ముదిరాజ్ సంఘం నుండి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి చెరువులో చేప పిల్లలను పెంపకానికి వేశామని అన్నారు. చెరువు నుండి అక్రమంగా నీటిని తరలించడంతో చెరువులో వేసిన చేప పిల్లలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ముదిరాజ్ కులస్తులు జీవనోపాధిగా చేప పిల్లలను పెంచుతూ చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి చేప పిల్లలను వేసినప్పటికీ చెరువులో నీటి మట్టం తగ్గడంతో పాటు మోటార్లు వేయడం ద్వారా విద్యుత్ షాక్ కు గురై రోజు కు వందల సంఖ్యలో చేప పిల్లలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇరిగేషన్ మత్స్యశాఖ రెవిన్యూ శాఖ పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాలు అందజేసి తమ గోడును వెళ్ళబుచ్చినప్పటికీ ఏ ఒక్క అధికారి ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చెరువులో అక్రమ నీటి తరలింపును అరికట్టి తమ కుటుంబాలను ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు కుల సభ్యులు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిపై బీజేపీ కార్యకర్తల దాడి :ఎస్ సి, ఎస్ టి కేసు నమోదు

## : విచారణ చేపట్టిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

కొండపాక మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ సిబ్బందిపై బిజెపి కార్యకర్తలు దాడి చేసిన ఘటన మండల కేంద్రమైన కొండపాకలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గజ్జె నర్సింహులు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముందు ఉన్న ఫ్లెక్సీ లు తొలగిస్తున్నాడు. బిజెపి నాయకునికి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించడంతో అదే గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త చెన్న హరికిషన్, శ్రీరామ్ మధు అక్కడికి చేరుకొని మా నాయకుని ఫ్లెక్సీ ఎందుకు తొలగిస్తున్నావంటూ నానా దుర్భాసలాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో దాడికి గురైన బాధితులు వెంటనే వెళ్లి కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్ సి,ఎస్ టి కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం రోజున గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి తొగుట సిఐ లతీఫ్ కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కొండపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు ఈ సందర్భంగా బాధితుడు, సాక్షులను విచారించి



వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం

## మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం : సిడిపిఓ చంద్రకళ



కొండాపూర్ మేజర్ న్యూస్: ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని గంగారం. మందాపూర్ గ్రామాలలో నీ అంగన్వాడి స్కూళ్లను సిడిపిఓ చంద్రకళ పరిశీలించారు. ఆడపిల్ల పుడితే ఆమె పేరు మీద ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు ఆడపిల్లలను చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు పోషణ్ బి పడాయి బి కార్యక్రమం ను ఉద్దేశించి బాలిక సంరక్షణ పోషణ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డి హెచ్ ఇ డబ్ల్యూ అధికారి విశాల. సూపర్వైజర్ విమల. అంగన్వాడి టీచర్లు సుజాత. గాలమ్మ. వరలక్ష్మి. సహాయకులు పద్మ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల గులాబీ జెండా ఎగరవేయాలని పార్టీ మండల అధ్యక్షులు మండల యాదగిరి క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి లు అన్నారు. బుధవారం రెడ్యానాయక్ తండ, కూటిగల్, బైరాన్ పల్లి గ్రామాలలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు కర్ర అరుణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పురుషోత్తం, మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ బర్మా రాజ మల్లయ్య, మాజీ ఎంపిటిసి నందన బోయిన నరసింహలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, పార్టీ నాయకులు ఇమ్మడి భాస్కర్ రెడ్డి, దేవునూరి దేవదాస్, రామస్వామి, రాజలింగం, శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ స్థానిక అయ్యప్ప దేవాలయం లో బుధవారం నాడు పట్టణ మున్సిపాల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ తనయుడు సాయి తేజ స్వామికి మండలం దీక్ష వంగియుండంతో అయ్యప్ప మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గురు స్వామి సుధాకర్ స్వామి ఇరుముడికి పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా దుర్గా మందిరం వరకు చేరుకొని దుర్గా మందిరంలో పూజలు నిర్వహించి శబరిమలైకి అయ్యప్ప స్వాములు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గందిగే రాజు, రేజింతల్ సత్యనారాయణ, అభిలాష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.